ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మేకిన్ ఇండియా ఉత్పత్తులు భారత్ ను బౌగోళిక ఆర్థిక వేదిక పై ప్రముఖంగా నిలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రైతు రుణమాఫీని మూడు దశల్లో అమలు చేస్తామనీ, రేపు మొదటి విడతగా లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
3. ఫార్మసీ ఆఫ్ ద వరల్డ్ మన దేశానికి ఉన్న గుర్తింపుని నిలుపుకునే విధంగా, వైద్య రంగంలో అంతర్జాతీయ స్థాయి నియంత్రణ వ్యవస్థలను రూపొందించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి అన్నారు.
4. పారిస్ ఒలంపిక్స్ లో పాల్గొనే 117 మంది క్రీడాకారులతో కూడిన భారత్ బృందాన్ని కేంద్ర క్రీడాశాఖ ఖరారు చేసింది.

## PM-MAKE IN INDIA :

మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులు భారత్ ను భౌగోళిక ఆర్థిక వేదిక పైన ప్రముఖంగా

నిలబెడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న పోస్టులో ప్రధానమంత్రి ఈ విషయం చెప్పారు. మన దేశంలో ఉత్పత్తి చేసే సైకిళ్ళకు డిమాండ్ పెరుగుతోందని, యునైటెడ్ కింగ్డమ్, జర్మనీ, నెదర్లాండ్స్కి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని ప్రధానమంత్రి చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లలో పెరుగుతున్న భారత ప్రాబల్యానికి ఈ ఎగుమతుల పెరుగుదల ప్రతిఫలిస్తోందని ఆయన అన్నారు. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ బీహార్ బూట్లు ప్రస్తుతం రష్యాలోని సైనిక సిబ్బంది వినియోగిస్తున్నారని ఆయన తెలియజేశారు. అంతర్జాతీయ రక్షణ మార్కెట్లలోనూ మన తయారీకి కల అత్యధిక నాణ్యతను ఈ మైలురాయి ప్రతిబింబయిస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. కాశ్మీర్లో విల్లో చెక్కతో చేసిన క్రికెట్ బ్యాట్లకు ప్రపంచ కప్ సమీపిస్తున్న కొద్దీ డిమాండ్ పెరుగుతోందని, అమూల్ సంస్థ ఉత్పత్తులను అమెరికాలో ప్రవేశపెట్టారని, భారత విశిష్ట రుచులను ప్రపంచ ప్రజలకు కూడా పరిచయం ప్రధానమంత్రి పేర్కొన్నారు. మన దేశంలో యూపీఏ వ్యవస్థలు కూడా ఇప్పుడు భౌగోళికంగా వాడకం లోకి వచ్చాయని, వివిధ దేశాలలో డిజిటల్ లావాదేవీలకు ఇది ప్రాతిపదికగా ఉందని ఆయన చెప్పారు. ఆర్థిక సాంకేతిక సృజనాత్మక రంగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషిస్తోందనీ, భారత రష్యాలు సంయుక్తంగా రూపొందించిన బ్రహ్మోస్ క్షిపణులను దక్షిణ చైనా సముద్రంలో మోహరించారని, మన వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాలతో పాటు భౌగోళిక భద్రతకి మనం చేస్తున్న కృషికి ఇది సంకేతం అనీ ప్రధానమంత్రి అన్నారు.

**సిఎం టి పి సిసి**

 రాష్ట్రంలో రైతు రుణమాఫీని మూడు దశల్లో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఈరోజు జరిగిన పిసిసి సమావేశంలో  మాట్లాడుతూ... లక్ష రూపాయల వరకు మాఫీని రేపు అమలు చేయనున్నట్లు రుణమాఫీ సొమ్ము రేపు సాయంత్రం కల్లా లబ్ధిదారుల ఖాతాల్లో జమఅవుతుందని వివరించారు. ఈ నెలాఖరు కల్లా లక్షన్నర రూపాయల రుణమాఫీని అమలు చేసి ఆగస్టు మొదటి వారంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేపట్టనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం గత ఏడు నెలల్లో ప్రజా సంక్షేమం కోసం ముప్పైవేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్ సీ లు తదితరులు పాల్గొన్నారు. డెస్క్

**నడ్డా రివైజ్డ్**

ఫార్మసీ ఆఫ్ ద వరల్డ్ లేదా ప్రపంచ ఔషధశాలగా మన దేశానికి ఉన్న గుర్తింపుని నిలుపుకునే విధంగా, ప్రపంచంలో ఔషధాలు రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు వైద్య రంగంలో అంతర్జాతీయ స్థాయి నియంత్రణ వ్యవస్థలను రూపొందించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి చెప్పారు. ఇందుకోసం ఫార్మా రంగం వైద్య పరికరాల రంగంతో ఎప్పటికప్పుడు అనుసంధానమై అత్యుత్తమ స్థాయి ఉత్పత్తులను వెలువరించేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈరోజు శ్రీ నడ్డ ఔషధ నియంత్రణ, అలంకరణ ఉత్పత్తులు, వైద్య పరికరాల పై ఏర్పాటైన సమీక్ష సమావేశాల్లో పాల్గొన్నారు. ఔషధాల ఉత్పత్తి ఎగుమతుల్లో మన దేశానికి గల స్థాయిని నిలుపుకునేందుకు కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ సి డి ఎస్ సి ఓ కాల

పరిమితులకు లోబడిన పథకాలను తయారు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో తయారయ్యే వైద్య ఉత్పత్తుల తయారీలో అత్యున్నత స్థాయి పారదర్శకతను ఏర్పరిచి విడుదలయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సూక్ష్మ చిన్న మధ్యతరహ పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు  గురించి ప్రస్తావిస్తూ అధికారులు, సంబంధిత పక్షాలు, సమస్యలను అర్థం చేసుకొని ఉత్పత్తుల నాణ్యత నిలిచేలా ఆయా పరిశ్రమలకు చేయూతనివ్వాలని పేర్కొన్నారు.            ఎన్ ఎస్ డి

**హెచ్ సి కలకతా – మమతా బెనర్జీ**

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి ఆనంద బోస్ కి వ్యతిరేకంగా దాఖలు చేసిన దావాలో గవర్నర్ కి వ్యతిరేకంగా ఎటువంటి అవమానకర ప్రకటనలు చేయరాదని కలకత్తా హైకోర్టు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆదేశించింది. జస్టిస్ కృష్ణారావుతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ తాత్కాలిక ఉత్తర్వులను జారీ చేసింది . రాజ్ భవన్ సందర్శన సమయంలో తమకు అభద్రతా భావం కలుగుతోందంటూ కొంతమంది మహిళలు తనకు చెప్పడం విషయంలో ఎటువంటి పరువు నష్టాన్ని కలిగించే అంశాలు లేవని కోర్టుకు ముఖ్యమంత్రి అంతకుముందు చేసిన విన్నపంలో పేర్కొన్నారు.              ఎన్ ఎస్ డి

**MUHURRAM**

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఈరోజు మొహరం పర్వదినాన్ని పాటించారు. సంప్రదాయబద్ధ   ప్రదర్శనలు నిర్వహించారు. తెలంగాణలో,   ముఖ్యంగా

హైదరాబాద్ జంట నగరాలలో ఈరోజు తాజియా ప్రదర్శనలు, ప్రత్యేక ప్రార్ధనా సమావేశాలు నిర్వహించారు. మొహరం ప్రదర్శన ఈ మధ్యాహ్నం ముగిసింది. మహమ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణ త్యాగాన్ని పురస్కరించుకుని ఈ దినం పాటిస్తారు. కరుణ, సమానత్వం, ధర్మం, న్యాయం కోసం ఆయన కర్బలాలో చేసిన త్యాగాన్ని స్మరిస్తూ మొహరం పాటిస్తారు.

ఎన్ ఎస్ డి

**Agniveers Haryana**

అగ్ని వీరులకు హర్యానా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు, వ్యాపారాలు సహా అనేక రంగాల్లో పలు ప్రోత్సాహకాలను ప్రకటించింది. పోలీస్, మైనింగ్, జైల్ విభాగాలలో కొన్ని ప్రత్యేక పోస్టులకు అగ్ని వీరులకు 10 శాతం హారిజాంటల్ రిజర్వేషన్ కల్పిస్తామని, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఐదేళ్లపాటు మూడు సంవత్సరాల వయోపరిమితిలో మినహాయింపులు కల్పిస్తామని, అగ్ని వీరులకు 30 వేలకు పైబడి జీతాన్ని అందించే పారిశ్రామిక సంస్థలకు 60 వేల రూపాయల వరకు సాలీనా సబ్సిడీ కల్పిస్తామని హర్యానా ప్రభుత్వం తెలియజేసింది. అగ్ని వీరులు తమ సొంత వ్యాపారాలను మొదలు పెట్టే సందర్భాల్లో ఐదు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తామని కూడా హర్యానా రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. ఎన్ ఎస్ డి

**జితేంద్ర హెల్త్ కేర్**

వైద్య సదుపాయాలను సులభంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అత్యాధునిత సాంకేతికను వినియోగించాలని శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి తాజా సాంకేతికత వైద్య రంగంలో సామర్థ్యాన్ని పెంచుతూ విప్లవాత్మక మార్పులకు దోహదపడుతోందని దాంతో పౌరులకు మెరుగైన వైద్య సేవలు అందించే వీలు కలుగుతోందని చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన మంత్రి, తక్కువ ధరలో మెరుగైన వైద్య సేవలు అందించడంలో మనదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని చెబుతూ, ప్రపంచ స్థాయిలో ఆరు అతి పెద్ద బయో ఉత్పత్తిదారుల జాబితా లో మనదేశం కూడా చోటు దక్కించుకుందని అన్నారు. ఆయుష్మాన్ కార్డ్, డిజిటల్ హెల్త్ కేర్ మిషన్, పిఎం జన ఔషధి వంటి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ఉటంకిస్తూ పౌరులకు అందుబాటులో వైద్య సేవలను అందించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యమని మంత్రి పేర్కొన్నారు. వైద్య రంగంలో ప్రైవేటు, పబ్లిక్ రంగాల మధ్య సహకారం పెరగవలసిన అవసరాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కి చెప్పారు. ఎన్ ఎస్ డి

**రైల్వే నన్హే ఫరిష్తే**

రైల్వే భద్రతా దళం ఆర్పిఎఫ్ , 2018 నుంచి ఇప్పటివరకు, అంటే గత ఏడేళ్లలో 84 వేలమంది పిల్లల్ని నన్హే ఫరిష్తే పథకం కింద రక్షించిందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇల్లు వదిలి పారిపోయిన బాలలు, కనపడకుండా పోయిన పిల్లలు, కిడ్నాప్ చేయబడ్డ, బుద్ధిమాంద్యం కలవారు, వీధి బాలలు వీరిలో ఉన్నారు. ఆర్పీఎఫ్ కాపాడిన పిల్లల్ని వెంటనే జిల్లా బాలల సంక్షేమ కమిటీకి అప్పగిస్తారని,

అవకాశం ఉన్న చోట్ల బాలల్ని కమిటీ వారి వారి తల్లిదండ్రులకు చేరవేస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 2018లో ప్రారంభించిన ఈ పథకం 2024 వరకు అదే నిబద్ధతతో పట్టుదలతో కొనసాగుతోందని, రైల్వేస్టేషన్లో, రైళ్లలో తిరగాడుతున్న సమాజ రక్షణ కొరవడ్డ బాలలకు సంబంధించి, వారు అపాయకర పరిస్థితుల్లో పడకుండా ఆర్పిఎఫ్ వారిని రక్షించిందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎస్ ఎస్ డి

**JAI SHANKAR MARITIOUS**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ మారిషన్ అధికారిక పర్యటనలో భాగంగా ఈరోజు ఆదేశ మాజీ ప్రధానమంత్రులు డాక్టర్ నవీన్ రాంగులామ్, పాల్ బెరెంజర్ లతో సమావేశమయ్యారు. డాక్టర్ నవీన్ రాంగులామ్ తో జరిగిన సమావేశంలో ఇరు దేశాల మధ్య గల చిరకాల మైత్రీ బంధాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్ లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలను గురించి చర్చించామని జై శంకర్ వెల్లడించారు. పాల్ బెరెంజర్ తో జరిగిన సమావేశం ఎంతో ఆసక్తికరంగా కొనసాగిందని అనేక అంతర్జాతీయ అంశాలను స్పృశించామని మంత్రి చెప్పారు. మారిషస్ పర్యటనలో భాగంగా డాక్టర్ జై శంకర్ ఆ దేశ విపక్ష నేత డాక్టర్ అరవింద్ బూలెల్ తో సైతం సమావేశమయ్యారు. ఎన్ ఎన్ డి

**ఇండియన్ ఒలంపిక్స్ కంటింజెంట్**

పారిస్ ఒలంపిక్స్ లో పాల్గొనే భారత్ క్రీడాకారుల బృందాన్ని కేంద్ర క్రీడాశాఖ ఖరారు చేసింది. ఈ నెల 26 నుండి ఆగస్ట్ 11 వరకు జరిగే పారిస్ ఒలంపిక్స్ లో

పాల్గొనేందుకు 117 క్రీడాకారులతో సహా 140 మంది అధికారులు సహాయ సిబ్బంది పయనమవుతారు. అథ్లెటిక్ లో 29 మంది, షూటింగ్ లో 21 రు, హాకీలో 19 మంది భారతీయ క్రీడాకారులు పాల్గొంటున్నారు. టేబుల్ టెన్నీస్ లో 8 మంది, బ్యాడ్మింటన్ లో రెండు సార్లు ఒలంపిక్ విజేత పి వి సింధు సహా ఏడుగురు భారతీయులు పాల్గొంటారు. కుస్తీ, విలువిద్య, బాక్సింగ్ క్రీడల్లో ఆరుగురు చొప్పున భారత క్రీడాకారులు పోటీకి దిగుతారు. స్విమ్మింగ్, సైలింగ్ లో ఇద్దరేసి, ఈక్వస్ట్రియన్ జుడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్ లో ఒక్కొక్కరి చొప్పున పాల్గొంటారు. ఎస్ ఎస్ డి

**BHTTI- SINGARENI**

ఒడిషాలో నాలుగు నెలల క్రితం సింగరేణి కాలరీస్ కేటాయించిన నైనీ బొగ్గు బ్లాకు త్రవ్వకాలను నాలుగు నెలల్లో ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. నైనీ బొగ్గు గని అంశంపై విద్యుత్ శాఖ, సింగరేణి సంస్థ అధికారులతో ఉపముఖ్యమంత్రి ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. నైనీ బొగ్గు గని తవ్వకాలు ప్రారంభించడానికి ఒడిషా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జే రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన మద్దతిచ్చారని కూడా తెలిపారు. DESK

**WEATHER**

బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడింది. ఈనెల 19 వ తేదీ లోగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం వుందని వాతావారణ శాఖ తెలిపింది. రాగల మూడు నాలుగు రోజుల్లో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ

వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం వుంది. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, అప్రమత్తంగా వుండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. DESK

**DAY MUHARRAM**

The Ashoora-e-Muharram is being observed with due reverence and solemnity in various parts of the country today.The day marks the martyrdom of Hazrat Imam Hussain,the grandson of Prophet Mohammed and his companions,who laid down their lives for upholding truth,righteousness and justice in Karbala. Tazia processions are being taken out to mark the occasion. In Delhi, Muharram processions are being held in different locations including Jama Masjid, Nizamuddin, Okhla and Mehrauli. Majaalis or religious meetings, highlighting the supreme sacrifice of Karbala Martyrs are also being held. Delhi Traffic Police has issued an traffic advisory for motorists regarding Tazia processions. Reports of observance of Muharram are also coming in from other parts of the country also. Elaborate security arrangements have been made for the occasion.

**JAISHANKAR-MAURITIUS**

External Affairs Minister Dr. S Jaishankar today met with former Prime Ministers of Mauritius, Dr. Navin Ramgoolam and Paul Bérenger, during his official visit to Mauritius. After meeting with Dr. Navin Ramgoolam, Mr. Jaishankar highlighted their discussions on the enduring bilateral partnership and shared commitment to its continued enhancement. Regarding his meeting with Mr. Paul Bérenger, the External Affairs Minister stated that they engaged in a lively conversation on